## నెల్లూరు సంగతులు

# హోమ్ "పసుపు" గార్డులు

పోలీసుశాఖ హోంగార్డుల నియామకానికి ఇటీవల నిర్వహించిన పరీక్షలు, తదనంతర నియామకాల్లో రాజకీయ జోక్యం పెరిగిపోయింది. గుంటూరు రేంజ్ ఐజి చంద్రశేఖరరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు శుభ గడియలు లెక్క పెడుతూ, ఆ పార్టీ నాయకులకు ఏదో ఒక మేలు చేయాలన్న తాపత్రయంలో ఉన్నారు. దీంతో హోంగార్డుల నియామక ప్రక్రియంతా రాజకీయమై పోయింది. జిల్లాలో ఖాళీగా వున్న హోంగార్డుల వుద్యోగాలకు రెండువేల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేశారు. ఎస్పీ, ఏఎస్పీ దగ్గరుండి వెయ్యిమందిని ప్రాథమికంగా ఎంపిక చేశారు. దీని తర్వాత అధికారపార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు రంగప్రవేశం చేశారు. ప్రతి మండలంలో తాము చెప్పిన ముగ్గురు అభ్యర్థులను హోంగార్డులుగా ఎంపిక చేయాలని ఎస్పీ మీద వత్తిడి పెంచారు. ఆపద్ధర్మ మంత్రి గారైతే తన అనుయాయుల లిస్టు ఒకటి తయారు చేసి ఎస్పీకిచ్చినట్లు చెబుతున్నారు. బిజె, తెలుగు నాయకులు రెకమెండ్ చేసిన

### సిఫార్సు జాబితాల జోరు

కొన్ని పేర్లతో ఎస్పీకి ఒక జాబితా పంపారని, తామిక ఎంపికైనట్లేనని కొందరు నిరుద్యోగులు బహిరంగంగానే చెబుతున్నారు. గతంలో హోమ్‌గార్డులకు రోజుకు 40రూపాయలు జీత మిచ్చేవారు. ఇటీవల ఆ వేతనాన్ని 75రూపాయలు చేశారు. పోలీసు నియామకాల్లో హోమ్ గార్డులకు రిజర్వేషన్ అమలు చేస్తుండడంతో ఈ పోస్టులకు డిమాండ్ పెరిగింది. దీంతో మహిళలు కూడా పెద్ద సంఖ్యలో ప్రాథమిక పరీక్షలకు హాజరయ్యారు. ఎన్నికల 'వేళ' కావడంతో గ్రామాల్లోకి వెళ్లిన రాజకీయ నాయకులను నిరుద్యోగులు హోంగార్డు వుద్యోగాలు ఇప్పించమని వత్తిడి చేస్తున్నారు. బిజె తమ పార్టీ ప్రవేశాన్ని జిల్లాలోని తెలుగు నాయకులు, సిటింగ్ ఎమ్మెల్యేలు, ఈ విధంగా మలచుకొన్నారు.

### మూలపేటకు టౌన్ బస్సులు తిప్పండి

నెల్లూరు మూలపేట మీదుగా

తొరువ 11వపేజీలో


# కమీషన్ల 'స్కానింగ్'

ఆటీవలి కాలంలో వ్యాధి నిర్ధారణకు స్కానింగ్ అవసరం ఎంతగానో పెరిగింది. కాని పేదసాదల వ్యాధి నిర్ధారణకు నెల్లూరు మద్రాసు బస్టాండ్ వద్ద నున్న జూబ్లీ ఆసుపత్రికిచ్చిన స్కానింగ్ పరికరాన్ని మూలన పడేశారు. జూబ్లీ ఆసుపత్రిలో మూడు లక్షలు వెచ్చించి ప్రభుత్వం స్కానింగ్ మిషన్ కొనింది. దీన్ని ఆపరేట్ చేయను రేడియోలజిస్టును నియమించలేదు. ఇక్కడ పనిచేసే డాక్టర్లలో ఎవరో ఒకరిని స్కానింగ్ పరికరాన్ని ఉపయోగించే శిక్షణకు వెళ్లమని వైద్య విధాన పరిషత్ కోరింది. ప్రైవేట్ ప్రాక్టీసుల్లో బిజీగా వుండే డాక్టర్లు నెలరోజులు ఈ శిక్షణకు వెళ్లను ఎవరూ ముందుకు రాలేదు. దీనికి తోడు బయటి స్కానింగ్ సెంటర్లతో వుండే మామూళ్ల డీలింగ్ అడ్డొస్తుంది. జూబ్లీ ఆసుపత్రి నుంచి ప్రతి నిత్యం 20మంది పేషెంట్లను ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లకు పంపి డాక్టర్లు లాభ పడుతున్నారు. ఒకసారి

### ప్రైవేట్ 'హవా' సర్కార్ 'జావ'

స్కానింగ్‌కు బయటి స్కానింగ్ సెంటర్ల వారు 250 రూపాయలు వసూలు చేస్తూ 50రూపాయలు కేసు పంపిన డాక్టర్‌కు కమీషన్‌గా ఇస్తున్నారు. జూబ్లీ ఆసుపత్రిలో స్కానింగ్ పరికరాన్ని పని చేయించేలా వైద్య ఆరోగ్య శాఖాధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సి వుంది.

# ఉత్తరక్రియలు



## కీ॥ శే॥ ప్రత్తి రమేష్ బాబు (చినబాబు)

సాయినాథన్ & కంపెనీ, నెల్లూరు :: కార్యదర్శి, షిర్డి సాయిబాబా మందిరం

మా చినబాబు దివికేగినా
మా ఇంటి దీపమై
మా కంటి వెలుగై
మా హృదయ స్పందనై
మాలోనే ఉన్నాడు - మాతోనే ఉంటాడు
ఆ అనురాగ మూర్తికి - దివ్యదీప్తికి
మా జీవితమే నిత్య నైవేద్యం

### ఉత్తర క్రియలు

| | | |
|---|---|---|
| తే5-1-2004ది | సోమవారం | శిలాప్రతిష్ఠ, శిలోద్వాసన |
| తే6-1-2004ది | మంగళవారం | సపిండీకరణ (బ్రాహ్మణ బియ్యాలు, పాత్తర్లు) |
| తే7-1-2004ది | బుధవారం | వైకుంఠసమారాధన |

నెల్లూరు మండపాల వీధిలోని మా స్వగృహమున జరుగును. కావున తెలియజేయడమైనది.

భార్య : ప్రత్తి భ్రమరాంబ

తల్లిదండ్రులు : ప్రత్తి నరసింహులుశెట్టి - లలితమ్మ

అన్న వదిన : ప్రత్తి రవీంద్రబాబు - రాజదుర్గ

అక్క బావ : డా॥ వి. ద్వారకనాథ్ (మద్రాస్) - విజయలక్ష్మి

అన్న కుమారుడు, కోడలు: ప్రత్తి సీతారాంబాబు - సింధూరి కుమారులు: ప్రత్తి బాలచంద్ర (ఆస్ట్రేలియా), ప్రత్తి రాజేష్

అన్న కుమార్తె, అల్లుడు: అంబటి శ్రీ మహాలక్ష్మి - కిరణ్ కుమార్ (కెనడా)

మేనల్లుడు : డా॥ సందేష్ మనుమడు, మనుమరాలు : లిఖిత్ సంతోష్, సంతోషి

# క్యాషియర్ పరార్

నెల్లూరు స్టోన్‌హౌస్ పేటలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో క్యాషియర్‌గా పనిచేసే సుదర్శన్, ఖాతాదారుల ఖాతాలనుంచి రెండు లక్షలు స్వాహా చేశారు. బ్యాంక్‌కు డబ్బులు కట్టను వచ్చిన ఖాతాదారుల నుంచి డబ్బులు తీసుకొని, వాటిని అకౌంట్‌లో జమచేయకుండానే ఖాతాదారుల వద్ద వుండే అకౌంట్ పుస్తకాల్లో మాత్రమే డబ్బుకట్టినట్లు వ్రాసిచ్చేవాడు. ఇటీవల కొందరు ఖాతాదారులు తమ డబ్బును డ్రా చేసుకొను వెళ్లినప్పుడు ఈ విషయం బయటపడింది. దీంతో బ్యాంక్ మేనేజర్ రికార్డులన్నీ పరిశీలించి, సుమారు రెండు లక్షల రూపాయల వరకు క్యాషియర్ తన స్వంతానికి వాడుకొన్నట్లుతేల్చారు. ఈ డబ్బును రెండు రోజుల లోపల చెల్లిస్తానన్న క్యాషియర్ వుడాయించడంతో బ్యాంకు మేనేజర్, టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్యాషియర్ సుదర్శన్‌లో తప్పుడు

### స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో బయటపడ్డ మోసం

ఆలోచనలు మెండుగా వున్నట్లున్నాయి. బ్యాంకుకు 500రూపాయలు నోట్లు కట్టను వచ్చే ఖాతాదారులకు తన వద్దనున్న 500రూపాయల దొంగనోటు కలిపి చూపి, క్యాష్‌లో వచ్చిందని చెప్పి ఈ మొత్తాన్ని నొక్కేసేవాడట. ఈయన్ను పట్టుకొను టూటౌన్ పోలీసులు బెంగళూరుకు పయనమయ్యారు.

### విదేశీ వుద్యోగాల పేరుతో దగా

పెచ్చు పెరిగిపోతున్న నిరుద్యోగం, అందుబాటులో లేని ప్రభుత్వ ఉపాధి పథకాల మధ్య, విదేశీ వుద్యోగాల పేరుతో నిరుద్యోగ యువతను మోసపుచ్చే వారు ఎక్కువయ్యారు. వారం క్రితం నెల్లూరు పొదలకూరు రోడ్డులో పదవ తరగతి పాసైన ఐదు మంది యువకులకు రంగనాయకులపేటకు చెందిన అహ్మద్ విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని ఒక్కొక్కరి వద్ద 25వేలు వసూలు చేసుకొని పరా

తొరువ 11వపేజీలో


అదిత్య ప్రొడక్షన్స్ చిత్రంలో బాలకృష్ణ, లయ

# భూమిక టాప్

ఈ యేడాది తెలుగులో 96 చిత్రాల్లో విడుదల కాగా చాలా వరకు ముంబాయి అమ్మాయిలు హీరోయిన్లుగా నటించారు. సంఖ్యాపరంగా శ్రియ నాలుగు చిత్రాల్లో నటించినా 'ఠాగూర్' చిత్రమొకటే ఆమె ఖాతాలో హిట్‌గా నమోదయ్యింది. ఆర్తీ అగర్వాల్ మూడు చిత్రాల్లో నటించినా వసంతం, వీడే చిత్రాలు మాత్రమే హిట్టయ్యాయి. స్టన్నింగ్ బ్యూటీ భూమిక నటించిన ఒక్కడు, సింహాద్రి, మిస్సమ్మ చిత్రాలు హిట్టయ్యి హీరోయిన్లలో ఆమెను అగ్ర స్థానంలో కూర్చోబెట్టాయి. కళ్యాణి నటించిన వసంతం, కబడ్డీ...కబడ్డీ చిత్రాలు విజయవంతమవగా, ఎక్కువ సినిమాల్లో హీరోయిన్ సంగీత నటించిన పెళ్లాం ఊరెళితే సినిమా మినహా నాలుగు చిత్రాలు అపజయం పాలయ్యాయి. రక్షిత నటించిన రెండు చిత్రాల్లో పెళ్లాం ఊరెళితే హిట్ కాగా, శివమణి యావరేజ్‌గా ఆడింది. సీనియర్ హీరోయిన్లలో సౌందర్య సీతయ్య చిత్రంలో నటించగా, సిమ్రాన్ సీతయ్య, పలనాటి బ్రహ్మనాయుడు చిత్రాల్లో నటించినా విజయాలు చెంగున కట్టుకోలేక పోయారు.

**గత ఏడాది హిట్స్ చూస్తే**

# లవ్‌కిక ఫుల్‌స్టాప్

తెలుగులో కృష్ణవంశీ తీసిన ఖడ్గం చిత్రంలోని వానపాటలో డాన్స్ చేసిన కిమ్‌శర్మను యువకులు అంత త్వరగా మరవలేరు. ఖడ్గం తర్వాత తెలుగు చిత్రాల్లో కిమ్‌శర్మ నటించక పోయినా హిందీ పరిశ్రమలో వార్తలలోని వ్యక్తయ్యింది. ఇటీవల ఆమె నటిస్తున్న చిత్రాల్లో నామ్‌కేవాస్తేగా దుస్తులు ధరించి అందాలు ఆరబోస్తుంది. దుస్తులు మరీ అతికి పోతున్నాయిందేనని విలేఖరులు ప్రశ్నిస్తే 'జనాలు నన్ను ఫాస్ట్ వుమన్' అనుకొన్నా సరే దేహాన్ని ప్రదర్శించను వెరవనంటూంది. బాయ్ ఫ్రెండ్స్‌ను ఇష్టమొచ్చినట్లు మార్చడం లోనూ కిమ్‌శర్మ పేరుగాంచింది. ఈ మధ్య కిమ్‌శర్మ తిరుగుతుండిన బాయ్

**కిమ్ శర్మ వెల్లడి**

తరువ 11వపేజీలో

# రాశి ఎక్కువ - వాసి తక్కువ

2003లో తెలుగులో డబ్బింగ్ సినిమాలతో కలిపి 96 సినిమాలు విడుదల కాగా, ఇందులో తొమ్మిది మాత్రమే ఘనవిజయం సాధించాయి. 17చిత్రాల్లో ఓ మోస్తరుగా ఆడగా, 70చిత్రాలు అట్టర్ ప్లాపయ్యాయి. ఘన విజయాలుగా చెప్పుకోతగ్గవి ఠాగూర్, ఒక్కడు, సింహాద్రి చిత్రాలే. వీటిలో ఠాగూర్, సింహాద్రిలు రీమేక్‌లు. తెలుగు బుర్రతో తయారై విజయవంతమైన చిత్రం 'ఒక్కడు' గానే చెప్పుకోవాలి. ప్రేక్షకులు బాగా మెచ్చిన చిత్రాల జాబితాలో అమ్మా నాన్న ఓ తమిళ అమ్మాయి, గంగోత్రి, దిల్, పెళ్లాం వూరెళితే......, ఐతే, వసంతం వున్నాయి. యావరేజిగా ఆడిన చిత్రాల జాబితాలో శివమణి, వీడే, సత్యం, కబడ్డీ....కబడ్డీ, నిజం, విలన్, దొంగోడు, సీతయ్య, టైగర్ హరిశ్చంద్ర ప్రసాద్, మిస్సమ్మ, సింహాచలం, కళ్యాణ రాముడు, మా అల్లుడు వెరీగుడ్, నిన్నే ఇష్టపడ్డాను, ఒకరికి ఒకరు, చంటిగాడు చిత్రాలున్నాయి. పెద్ద హీరోల అట్టర్ ప్లాపుల్లో పల్నాటి బ్రహ్మనాయుడు, జానీ చిత్రాలను ప్రత్యేకంగా చెప్పు కోవాలి. బ్రహ్మాండమైన ఫాలో యింగ్ తెచ్చుకొన్న హీరోల్లో ఎన్టీఆర్‌దే అగ్రస్థానం. మాస్ ప్రేక్షకులు వి.వి నాయక్, రాజమౌళి అగ్రదర్శకులంటుంటే, క్లాస్ ప్రేక్షకులు ఒక్కడు ఫేం గుణశేఖర్‌నే గొప్పదర్శకుడంటున్నారు. మరి మీరేమంటారు?

# టైగర్ హరిశ్చంద్ర - గాండ్రించాడు

**చిత్ర సమీక్ష**

**గ్రిద్దలూరు గోపాలరావు**

రైతులు ఎదుర్కొంటున్న సమస్యల మీద, వారు అనుభవించే బాధల మీద పి.నాగలక్ష్మి, "టైగర్ హరిశ్చంద్ర ప్రసాద్" చిత్రాన్ని వి. సముద్ర దర్శకత్వంలో నిర్మించింది. రైతాంగం కష్టాలకు, కడగండ్లకు సంబంధించిన ఈ చిత్రం రైతాంగాన్ని మేల్కొలుపుతుంది. రైతు తాను బాగుపడే లక్ష్యాన్ని ఎలా సాధించుకోవాలో నేర్పుతుంది. ఉద్యమ దిశగా నడిపిస్తుంది.

టైగర్ హరిశ్చంద్ర ప్రసాద్ రైతు సమస్యలమీద పోరాటం సాగిస్తాడు. కేవలం పోరాటమే కాక సమస్యలకు తగిన పరిష్కారం చూపుతాడు. బాగా చదువుకున్న హరిశ్చంద్ర ప్రసాద్ చాలా మంది చదువుకున్న వారిలాగా ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లకుండా వ్యవసాయంపై శ్రద్ధ చూపి తన ఊళ్లో స్థిరపడతాడు. తన గ్రామంలోనే కాకుండా చుట్టు ప్రక్క గ్రామాల్లోని రైతులకు అన్నివేళలా అండగా నిలుస్తాడు. గ్రామంలో ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటాడు. దాంతో చలించి, చైతన్యం పుంజుకున్న హరిశ్చంద్రప్రసాద్ రైతాంగాన్ని కూడగట్టుకొని రైతు సమస్యల పరిష్కారానికి ఉద్యమం సాగిస్తాడు. ఆ గ్రామ రైతులంతా అతడ్ని అప్పటి నుంచి "టైగర్" అంటారు. తుఫాను బాధితులైన రైతులకు యివ్వవలసిన ధాన్యాన్ని ప్రక్క రాష్ట్రమైన తమిళనాడుకు ముగ్గురు విలన్లు దొంగ రవాణా చేస్తుంటారు. టైగర్ హరిశ్చంద్ర ప్రసాద్ ఆ ధాన్యాన్ని పట్టు

తరువ 11వపేజీలో

రూ.200/-లకే హీరోహోండా
Raymond's Van Heusen T'WILLS VIMAL
LiVE-IN DIGJAM ARVIND OXFORD
కేవలం 'రు. 200/- ల కొనుగోలుపై ఇచ్చే లక్కీ కూపన్‌పై "హీరోహోండా", "కలర్ టి.వి.", గోల్డ్‌చైన్ గెలుపొందండి!


నూతన సంవత్సరానికి నూతన డిజైన్లకు విచ్చేయండి!
లక్కీడ్రా ఇక 15 రోజులు మాత్రమే - అదృష్టవంతులు మీరే కావచ్చు!
లక్కీ డ్రా తేది 15-1-2004 - త్వరపడండి!
విమల్ జంక్షన్ కాపువీధి, నెల్లూరు

ఓం శ్రీ సాయినాథాయనమః
శ్రీ సమర్థ సద్గురు శ్రీ సాయినాథుని శుభాశీస్సులతో
భక్తులకు, ఉభయకర్తలకు, దాతలకు 2004 సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు

నిత్య కార్యక్రమములు :

| | |
|---|---|
| కాకడ హారతి : | ఉ. గం. 6.00 ని॥లకు |
| మధ్యాహ్న హారతి : | మ. గం. 12.00 ని॥లకు |
| సాయం సంధ్య హారతి : | సా. గం. 6-15 ని॥లకు |
| శేజ్ హారతి : | రా . గం. 9-00 ని॥లకు |
| విష్ణుసహస్రనామ పారాయణము : | సా. గం. 6.45 ని॥లకు |
| శ్రీ శిరిడి సాయినాథుని జీవిత చరిత్ర పారాయణము : | సా.గం.7.45 ని॥లకు |
| శ్రీ సాయి నామ సంకీర్తన : | సా. గం. 7.45 ని॥లకు |



గురువారము కార్యక్రమములు :

| | |
|---|---|
| కాకడ హారతి : | ఉ. గం. 5.30 ని॥లకు |
| మధ్యాహ్న హారతి : | మ. గం. 12.00 ని॥లకు |
| పల్లకి ఉత్సవము : | సా. గం. 7-45 ని॥లకు |
| శేజ్ హారతి : | రా . గం. 9-30 ని॥లకు |

ఆదివారము కార్యక్రమములు :
శ్రీ శిరిడి సాయినాథుని జీవిత చరిత్ర పారాయణము: ఉ.గం.11.30 ని॥లకు
సత్సంగము: సా. గం. 7.30 ని॥ల నుండి గం.8.30ని॥ల వరకు
శ్రీ అల్లు భాస్కరరెడ్డి గారిచే జరుపబడును.

పై కార్యక్రమములలో భక్తులందరూ పాల్గొని శ్రీ సాయినాథుని కృపాకటాక్షములకు పాత్రులు కావలసిందిగా ప్రార్థన.
శ్రీ సాయిసదన్, శ్రీ శిరిడి సాయిబాబా మందిరము
నెం.42, శ్రీ సాయినగర్, చిల్డ్రన్స్ పార్కు ప్రక్కన, చింతారెడ్డిపాలెం రోడ్డు, నెల్లూరు - 2.
శ్రీ సచ్చిదానంద సమర్థ సద్గురు సాయినాథ్ మహారాజ్‌కీ జై.

# ఉత్తర క్రియలు



## కీ॥శే॥ పొంగూరు సుబ్బరామయ్యగారు

బంధుమిత్రులకు ఆపద్బాంధవుడు, దయాగుణసంపన్నుడు, అనుక్షణం మా అభివృద్ధి కోసం
పరితపించి, మా అందరి జీవితాలలో సంతోషం విరియటం కోసం అహర్నిశలూ శ్రమించి,
మా అభ్యున్నతికి కారకులైన మా ఇంటిదైవం, మా అందరికీ ప్రాణమైన మీరు, మమ్ములను వీడి
తేది **27-12-2003** శనివారం కానరాని లోకాలకేగినా,
మిమ్మల్నే అనుక్షణం తలచే మాకు ఆ దివినుండి మీ చల్లని ఆశీస్సులు
ఎల్లవేళలా అందిస్తూ ఉంటారని ప్రార్థిస్తూ...

కుమారులు

**పొంగూరు నారాయణ**
చైర్మన్, నారాయణ విద్యాసంస్థలు

**పొంగూరు సుబ్రహ్మణ్యం**
మేనేజింగ్ డైరెక్టర్, నిషిత్ హేచరీస్

మరియు **కుటుంబ సభ్యులు**

**పెద్దకర్మ :-** తేది 8-1-2004 గురువారం ఉదయం
నెల్లూరు, హరనాథపురంలోని మా స్వగృహమునందు జరుగును.